మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 26 జనవరి 2025 పేజీలు 8

## ప్రభుత్వ పథకాలను
# ప్రజలు సద్వినియోగం చేసుకోండి

### - కలెక్టర్ బి ఎం సంతోష్




**ఆలంపూర్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. శనివారం రోజు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజా ప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు


మిగతా 2లో

# ఎమ్మెల్యేకు మావోల స్వీట్ వార్నింగ్

### - మినిస్టర్ కావాలంటునే.. జాగ్రత్తలు చెప్పిన వైనం - డబ్బుల గర్వం విడాలని హెచ్చరిక
### - ముగ్గురి అరెస్టుతో సంబర పడద్దని సూచన - లచ్చన్న దళం పేరుతో కొరియర్ లేఖ







**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి మావోయిస్టుల నుండి రెండోసారి మరో లేఖ వచ్చింది. 2025 జనవరి 7వ తేదీన లచ్చన్న దళం పేరుతో వచ్చిన లేఖలో లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని విగ్రహాలను దొంగిలించి అమ్ముకున్నావంటూ, ఎమ్మెల్యేగా గెలిచాక సొంత గ్రామమైన రంగారెడ్డి గూడలో మాన్యం భూములను గుంజుకున్నావని, ఇంతటితో ఆగకుండా పట్టాదారులను బెదిరించి పట్టా భూములను సైతం బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నావని, కొంతమంది బినామీలను ఏర్పాటు చేసుకుని కొన్ని కంపెనీలను బెదిరించి డబ్బులు వసూలు చేశావంటూ.. ఇకపై ఇలాంటివి తమ దృష్టికి వస్తే ప్రజా కోర్టులో శిక్ష తప్పదు అంటూ హెచ్చరించిన మావోయిస్టులే ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి ప్రస్తుతం మరో స్వీట్ వార్నింగ్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. మొదటి లేఖ ఆధారంగా పోలీసులు కేసును చేదించి అనుమానితులను అరెస్టు చేసిన నేపథ్యాన్ని ప్రజలు, అధికార వర్గాలు మరవకముందే వచ్చిన ఈలేఖ సంచలనంగా మారింది. మొదటి లేఖలో భయపెట్టించడానికి ప్రయత్నించిన మావోయిస్టులు ఈ లేఖలో ప్రేమ పూర్వక ఆశీర్వాదాలు ఇస్తూనే స్వీట్ వార్నింగ్ ఇవ్వడం కోస మెరుపు.

మిగతా 2లో

## పార్టీలకు అతీతంగా వనపర్తి పట్టణాన్ని అన్ని రంగాల్లో
# అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం

### - రూ : 43 కోట్లతో చేపట్టే సిసి రోడ్లు. డ్రైనేజీ నిర్మాణాలకు ఎమ్మెల్యే మేగారెడ్డి భూమి పూజ





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పార్టీలు రాజకీయాలకు అతీతంగా అనపర్తి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తనకున్న ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి పేర్కొన్నారు మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు అభివృద్ధి పనుల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని 33 వార్డులల్లో శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి వార్డుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కౌన్సిలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో 43కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి శనివారం వనపర్తి మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రారంభ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పాల్గొని శంకుస్థాపనలు చేశారు మొదట పట్టణంలోని బాలానగర్ ఎర్రగుట్ట కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

మిగతా 2లో

## మహబూబ్‌నగర్‌ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని వార్డు నెంబర్ 48 లో 125.80 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అంతకుముందు కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ దీపాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా అభివృద్ధి మందగించిందని ఆయన ఆరోపించారు. అందరం కలిసి మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేసుకుందామని, అందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కౌన్సిలర్ రాషెద్ ఖాన్ మహబూబ్ నగర్ విద్యా నిధి కి 50 వేల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ మీడియా ఇంచార్జీ సిజె బెనహార్, అజ్మత్ అలి, అవేజ్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరాపై నిర్లక్ష్యం చేయరాదు

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా పై నిర్లక్ష్యం చేరాదని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ సత్యం అధ్యక్షత నిర్వహించారు, ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, రానున్న వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు నీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, పారిశుద్ధ్యం పనులపై అలసత్వం వహించరాదన్నారు, పట్టణంలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయని ఆయన తెలిపారు, ఈనెల 26 వరకు మున్సిపల్ పాలకవర్గానికి పదవి ముగియడంతో చైర్మన్ తో పాటు కౌన్సిలర్లకు, కో ఆప్షన్ సభ్యులకు శాలువలతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## భావోద్వేగాలతో మున్సిపల్ కౌన్సిల్ వీడ్కోలు




**మహబూబ్ నగర్ టౌన్ మేజర్ న్యూస్:** నెల 27న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ పాలకమండలి, పదవి కాలం ముగియనున్న నేపథ్యంలో మున్సిపల్ కౌన్సిల్ వీడ్కోల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పై సంపూర్ణ అవగాహన తో అతి తక్కువ కాలంలో ప్రజల్లో మంచి అభిప్రాయాన్ని తెచ్చుకున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్‌కి శుభాభినందనలు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్‌బి ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్గా గా సంవత్సర కాలాన్ని అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత అతి తక్కువ కాలంలో మున్సిపల్ చైర్మన్ గా ఉండడం చివరి మున్సిపల్ చైర్మన్ ఉండడం ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు.

మిగతా 2లో

## ప్రజలు సద్వినియోగం చేసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సందర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరేలా చూడాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, మండల సాయి ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు మావోల స్వీట్ వార్నింగ్

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తుత లేఖలోని సారాంశాన్ని ఒకసారి గమనిస్తే .. ఎమ్మెల్యే దొరగారు.. మంచి చెడు కనిపెట్టి పెద్దలకు ఇజ్జత్ ఇవ్వు.. పైసలు ఉన్నాయని నీల్గకు.. గర్వం ఉన్న వాళ్ళు ఎన్నడూ కూడా మినిస్టర్ కాలేరు... అందరితో మంచిగుండి మినిస్టర్‌వి కావాలి.. ఇద్దరుతురుకోళ్లను మరో వ్యక్తిని పోలీసులు పట్టుకుపోయారని మురువకు.. దయచేసి జాగ్రత్తగా ఉండు.. అంటూ లచ్చన్న దళం పేరుతో విడుదల చేసిన ఈ లేఖ సారాంశం. మొదటి లేఖలో ఎమ్మెల్యే అవినీతిని ప్రశ్నిస్తూ హెచ్చరికలు జారీచేసిన మావోయిస్టులు రెండవ లేఖలో ప్రేమ పూర్వకంగా మందలిస్తూనే మినిస్టర్ వి కావాలని కాంక్షిస్తూనే స్వీట్ వార్నింగ్ ఇవ్వడం కొసమెరుపు. మొదటి లేఖతో స్పందించి ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు ఈ రెండవ లేక ఆధారంగా ఏం చేస్తారో వేచి చూడాలి.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండలంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఇందుకు ప్రతి యువతీ యువకులు ఓటర్ లిస్ట్ లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని తాసిల్దార్ తిలక్ రెడ్డి తెలిపారు ర్యాలీలో ఎంపీడీవో శంకర్ నాయక్ హెచ్ఎం రమాకాంత్ ఎస్సై నరేష్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. పట్టణంలోని వార్డులలో స్థానిక కౌన్సిలర్లతో కలిసి, సిసి రోడ్లకు, కమ్యూనిటీ హాల్లో కోసం, మురికి కాలువల నిర్మాణం కోసం ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు పట్టణంలోని అభివృద్ధి పనులలో ఎలాంటి బేధాభిప్రాయాలు ఉండవని పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు పట్టణంలోని 33 వార్డులకు వార్డు వార్డుకు తిరుగుతూ ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు పట్టణంలోని ప్రతి వార్డులోని ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని, వీధి దీపాలు తాగునీటి సౌకర్యం, లాంటి మౌలిక కల్పిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంగా వార్డులోకి వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు శాలువాలతో, పూలమాలలతో సన్మానించుకున్నారు మక్కా ను సందర్శించుకుని వచ్చిన 6 వ వార్డుకు చెందిన లియాకత్ అలీ గారిని ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు రామాలయం సమీపంలోని 27వ వార్డుకు చెందిన బయ్య శేఖర్ చాట్ బండార్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు పదవ వార్డులో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తాగునీటి బోర్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసున్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ 33 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఆ అవార్డుల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీకృష్ణ ఆలయానికి లక్ష రూపాయలు విరాళాలు అందజేసిన వ్యాపారవేత

**కొత్తకోట మేజర్ న్యూస్:** కొత్తకోట మండల పరిధిలోగల కానయపల్లి గ్రామ శివారులో వెలిసిన శ్రీకృష్ణ నూతన ఆలయం నిర్మాణంతోపాటు ఫిబ్రవరి 13. 14. 15 తేదీలో విగ్రహాల ప్రతిష్ఠ ఆవిష్కరణ నిర్మాణం కోసం వనపర్తి జిల్లా లోని రాజనగరం గ్రామం చెందిన వ్యాపారవేత పట్నం నారాయణ యాదవ్ దంపతులు 1,00116 వేల రూపాయలు విరాళాలు అందజేశారు. అదేవిధంగా వందేమాతరం యోగ సభ్యులు 10116. రూపాయలు విరాళాలు ఇవ్వగా అస్నానీ అరుణ శ్రీనివాసులు 50 వేల 116 రూపాయలు విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు వారిని మర్యాదపూర్వకంగా ఫిబ్రవరిలో జరగబోయే కార్యక్రమానికి ఆహ్వానించారు. భగవంతునికి ప్రతి ఒక్కరు భక్తితో పూజించి ఆలయ నిర్మాణాలతో పాటు హిందూ ధర్మంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండి ధర్మాన్ని కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార యూనియన్ మాజీ అధ్యక్షుడు పెండెం కురుమూర్తి యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పీయూలో ముగిసిన మూడు రోజుల న్యాక్ బృందం పర్యటన

**మహబూబ్‌నగర్ పీయూ మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో మూడు రోజుల న్యాక్ బృందం పర్యటన శనివారంతో ముగిసింది. మెయిన్ క్యాంపస్‌లో యూనివర్సిటీ పీజీ, ఫార్మసీ కాలేజీ, కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ తోపాటు పియు పరిధిలో ఉన్న వనపర్తి పీజీ సెంటర్, కొల్లాపూర్ పీజీ సెంటర్ గద్వాల పిజి సెంటర్లలో పర్యటించింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఎగ్జిట్ మీటింగ్ లో న్యాక్ చైర్మన్ రామశంకర్ దూబే మాట్లాడుతూ ,యూనివర్సిటీలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని, మీ ఆతిథ్యం బాగుందని, సాంస్కృతిక కార్యక్రమాల అలరించాయని, మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయని,విద్యార్థుల తో, సిబ్బంది తో ముఖాముఖి చర్చల్లో జరిపామని, పది రోజుల్లో రిజల్ట్ వస్తుందని అన్నారు. ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,న్యాక్ బృందం ఇచ్చిన సూచనలు సలహాలు పాటిస్తామని, వచ్చే ఐదేళ్లలో తెలంగాణలో పాలమూరు యూనివర్సిటీని అగ్రగామిగా నిలుపుతామని, మంచి నాకు గ్రేడ్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప మాట్లాడుతూ ,న్యాక్ కమిటీ తేదీలు ప్రకటించిన తరువాత తక్కువ సమయం లో అన్ని ఏర్పాట్లు చేసిన బోధన,బోధనేతర సిబ్బందికి ధన్యవాదములు అని, ముఖ్యంగా హాస్టల్లో ఉన్న వర్కర్స్ సంక్రాంతి సెలవులను సైతం త్యాగం చేసి పని చేశారని, వచ్చే ఐదేళ్లలో యూనివర్సిటీ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.అనంతరము న్యాక్ కమిటీ వాళ్ళు ఈ మూడు రోజుల పర్యటన వివరాలను రిపోర్టు రూపంలో సిద్ధం చేసి, వీసీకి రిజిస్ట్రార్ కు సమర్పించారు. కార్యక్రమంలో కమిటీ మెంబర్లు ఆశుతోష్ కుమార్ ,అన్న స్వామి నారాయణమూర్తి ,కేకే అగర్వాల్ ,మలై దాసు,జయశ్రీ ,ఐ క్యూ ఆ సి డైరెక్టర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి అధికారులు, వివిధ కాలేజీల ప్రిన్సిపాల్స్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## బిఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**కొత్తకోట మేజర్ న్యూస్:** జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ పట్టణ కేంద్రంలోని భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మరించుకుంటూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేస్తూ ఘనంగా నివాళు లర్పించుకున్నా. 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటు హక్కు అనేది అత్యంత కీలకమైనదిగా గుర్తుంచుకుని ఓటు హక్కును వినియోగించుకుని అభివృద్ధికి పునాదులు వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ చెన్నకేశవరెడ్డి ,14వ వార్డు కౌన్సిలర్ పద్మ అయ్యన్న ,ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్ ,యూత్ అధ్యక్షులు పద్మనెహ్రు ,యూత్ నాయకులు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం రాష్ట్ర మహా సభలకు బయలుదేరిన నాయకులు

**మక్తల్ మేజర్ న్యూస్** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా శనివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభ కు మక్తల్ ఏరియా కమిటీ కార్యదర్శి పుంజనూరు ఆంజనేయులు, గోవింద్ రాజ్, జిల్లా కమిటీ సభ్యులు, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం సకల జనుల సంక్షేమ కోసం జరిగే సిపిఎం రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు.అసమానతలు లేని సమాజం కోసం నిరంతరం పోరాడుతూ అణగారిన జాతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఎం మాత్రమేనని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య వైద్యం అందాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని భూమి లేని పేదలందరికీ భూమి పంపిణీ చేయాలని,వారి సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేస్తున్న సిపిఎం పార్టీకి అండగా నిలబడాలని వారు కోరారు.ఈ మహాసభలకు సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘవులు హాజరవుతారని అన్నారు 25 నుండి 28 వరకు 4 రోజుల పాటు మహాసభలు జరుగుతాయని మహాసభలలో గత పోరాటాలను సమీక్షించి భవిష్యత్ పోరాటాలకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. శనివారం సంగారెడ్డి పట్టణంలో పీఎస్ఆర్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు.ఈ బహిరంగ సభకు మక్తల్ మండలంలోని సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు మేధావులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అశోక్, శివ, బ్యాగరీ నరసింహ, వాకిటి వెంకటయ్య, నరసింహ, సూర్య ప్రకాష్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు



## భావోద్వేగాలతో మున్సిపల్ కౌన్సిల్ వీడ్కోలు

(మొదటిపేజీ తరువాయి)

తనకు ఇచ్చిన సదవకాశాన్ని సంపూర్ణంగా తన వంతు అన్ని విధాలు శాఖ వారితో ప్రజలను సేవలు చేసినట్లు తెలిపారు పైనుంచి వచ్చిన వీధి, కాలనీలో ఎటువంటి అవసరాలు సమస్యలను దగ్గర నుంచి చేసిన మౌలిక సదుపాయాల కల్పనలో అహర్నిశలు పనిచేసినట్లు పేర్కొన్నారు... ప్రజాపాలన ప్రభుత్వంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హయంలో సంపూర్ణ స్వేచ్ఛను పట్టణ ప్రజలకు పట్టణంలోని ప్రతి వీధిలో 70% రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాల ఏర్పాట్లను చేసుకోవడం జరిగింది. జిల్లా కేంద్రంలోని అన్ని విధాల సహకరించిన మున్సిపల్ అధికారులకు, పారిశుద్ధ్య సిబ్బందికి, ఇతర సిబ్బందికి అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కౌన్సిల్ వీడుకోలు సమావేశంలో పాల్గొన్న మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, లక్ష్మణ్ యాదవ్, సిరాజ్ ఖాద్రి, మల్లు నరసింహారెడ్డి, బెక్కరి అనిత, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ మరియు మున్సిపల్ కమిషనర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి : ఆర్డీఓ శ్రీను నాయక్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ శ్రీను నాయక్ తెలిపారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి, పాలమూరు చౌరస్తాలో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించారు, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు, అనంతరం తాహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్ ఓటర్లు, బి ఎల్ ఓ లను శాలువాతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇబ్రహీం, డిటి అనిత, సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఓటు హక్కు ప్రాధాన్యతపై డాక్టర్లు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు, సమాజంలోని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు యశోద, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఓటు ఆయుధం లాంటిది : తహసీల్దార్ సునిత



**చారకొండ, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు ఆయుధం లాంటిదని తహసీల్దార్ అద్దంకి సునిత అన్నారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో తహసీల్దార్ సునిత ఆధ్వర్యంలో ఓటు హక్కుపై ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో కలిసి తహసీల్దార్ సునిత మండల కేంద్రంలో సీనియర్ సిటిజన్ ఓటర్లను శాలువలతో సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ విద్యాధర, సీనియర్ అసిస్టెంట్ శ్రీమునాయక్, ఆర్ఐ లు భరత్, రామకృష్ణ జూనియర్ అసిస్టెంట్లు రాజు, శ్రీను, తరుణ్, కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలి : ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దోర్నాల గ్రామంలో బడి బయట పిల్లల గురించి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో చాలా కాలంగా పాఠశాలకు రాని మరియు అసలే పాఠశాల కు వెళ్ళని పిల్లల తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను పాఠశాలకు పంపే విధంగా వారిని ప్రేరేపించడం జరిగింది. అలాగే గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులను కలిసి, మీ ఊరికి బస్సు ఏర్పాటు అయినది, కాబట్టి మీరు కచ్చితంగా పాఠశాలకు పంపాలని, ధరూర్ ఉన్నత పాఠశాల కు వెళ్ళని విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పడం జరిగింది పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవీంద్రబాబు, సిఆర్పి నర్సింహులు పాల్గొనడం జరిగింది.

## చింతరేవుల ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు సరితను ఆహ్వానించిన ఆలయ కార్య నిర్వాహకులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 02 నుంచి జరిగే ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ ను ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.ఆర్.శ్రీధర్,వ్యవస్థాపక వంశీయులు గిరిరావు,కార్య నిర్వాహణాధికారి కవిత, కూర ఆంజనేయులు, రాజు, అమరేష్, వెంకటన్న, శ్రీనివాసులు, రామాంజనేయులు, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందుతాయి

**- ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందుతాయని ఎవరు అధైర్యపడవద్దని ఐఎన్టియుసి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన నాలుగు గ్యారంటీలు ఇందిరమ్మ ఇల్లు, మరియు రేషన్ కార్డ్ భూమిలేని వారికి గుర్తించి 12 వేల రూపాయలు ఇవ్వడం, రైతుబంధు ఎకరానికి 12 వేల రూపాయలు వ్యవసాయం చేసే ప్రతి రైతుకు ఎకరానికి 12 వేల రూపాయలు ఇస్తారు అయితే నిరుపేదలు ఎవరు కూడా నిరుత్సాహ పడకూడదని,రేషన్ కార్డ్ లేని వాళ్ళు అప్లై చేసుకుంటే తప్పకుండా రేషన్ కార్డులు వచ్చే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని,ఇందిరమ్మ ఇల్లు కూడా ఎవరైతే పేదవాడిని గుర్తించి ఇళ్ల నిర్మాణం చేసుకుంటే 5 లక్షల రూపాయలు ఆ నిర్మాణం కొరకు ఇవ్వడం జరుగుతుందని, టిఆర్ఎస్ బిజెపి వాళ్ళు రాజకీయ లబ్ది పొందాలని తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని,వారిని ఎవరు కూడా ప్రజలు నమ్మడం లేదని అన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారు. కాబట్టి అచ్చంపేట పట్టణంలో తిరుగులేని నాయకులు ఎవరైనా ఉన్నారా అన్నారు అంటే అది కేవలం డాక్టర్ వంశీకృష్ణ సంవత్సరం నర దాటింది ఏ ఒక్కరోజూ గంట రెస్టు లేకుండా ప్రజలే నాకు ముఖ్యమని ప్రజల పక్షాన నిలబడిన ఏకైక నాయకులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ తాలూకా అధ్యక్షులు జగదీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉస్మాన్, ఐఎన్టీయూసీ అచ్చంపేట మండల ఉపాధ్యక్షులు మౌలానా, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల దుర్వినియోగం నివారణపై రాష్ట్రస్థాయి కార్యక్రమం



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఎంవిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో " మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు నివారణం" అనే అంశం పై శనివారం విద్యార్థులకు అన్నిపక్షాలకు ఒక రోజు రాష్ట్ర స్థాయి అవగాహన కార్యక్రమం పై ఎజెన్సీఎస్ ఎల్ సి ఏ,రసాయన మరియు ఔషధ నియంత్రణ విభాగం, ఆంధ్రప్రదేశ్ డ్రగ్ కమిటీలు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా కె.పద్మావతి అధ్యక్షతన ఉపన్యాసం ఇస్తూ విద్యార్థులు క్రమశిక్షణ మరియు ఆరోగ్యకరమైన జీవన విధానాలను అలవర్చుకోవాలి, మాదక ద్రవ్యాలను దూరంగా ఉంచాలని పేర్కొన్నారు. తరగతి గదులలో అసాధారణ ప్రవర్తనలు గమనించిన విద్యార్థులను గుర్తించి పరిశీలించి, కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రధాన వక్త శ్రీపాద సుధాకర్ ,రాష్ట్ర స్థాయి సమన్వయకర్త ఏజెన్సీ యొక్క కార్యకలాపాలు మరియు వారి వ్యవస్థ పనితీరును వివరించారు. పి.శ్రీనివాస్, మానసిక వ్యక్తిత్వ నిపుణులు మాట్లాడుతూ ,మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివిధ కేస్ స్టడీస్ ద్వారా వివరించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కుటుంబ సంబంధాలు, సమాజ సంబంధాలు ఏవిధంగా దెబ్బతింటున్నాయో వివరించారు. సమావేశంలో భాగంగా: మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు అవగాహన కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం కె.పద్మావతి సమన్వయకర్త ఏజెన్సీ రాష్ట్ర స్థాయి సమన్వయకర్త శ్రీపాద సుధాకర్ ,మానసిక వ్యక్తిత్వ నిపుణులు పి.శ్రీనివాస్ ,రసాయన శాస్త్రం మరియు ఔషధ శాస్త్రం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## రోడ్డు నియమాలు పాటించి ప్రమాదాలు అరికట్టాలి : ఆర్టీవో వాసుదేవరావు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** జాతీయ రహదారిపై జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు నిబంధనలు పాటించి ప్రతి ఒక్కరూ ప్రమాదాలను అరికట్టాలని మహబూబ్ నగర్ ఆర్టీవో వాసు దేవ రావు పిలుపునిచ్చారు. శనివారం మహబూబ్ నగర్ లోని సమర్థ ఇంటర్నేషనల్ స్టాండర్డ్ స్కూల్ లో వెస్టర్న్ ఆంధ్రా టోల్ వేస్ ప్రైవేట్ లిమిటెడ్, అడ్డాకుల మండల పరిధిలోని శాఖాపూర్ టోల్గేట్ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్య క్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు సంభవిస్తూ అనేక మంది చనిపోవడం, గాయపడి ఆస్పత్రుల పాలు కావడం జరుగుతుందని అన్నారు. అతి వేగం, హెల్మెట్ లేకపోవడం, మద్యం, ధూమపానం సేవించడం, అధిక లోడ్, వ్యతిరేక దిశలో ప్రయాణం, సెల్ ఫోన్ మాట్లాడటం వంటి కారణాల వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఇటీవలి కాలంలో జరిగిన ప్రమాదాల వీడియోలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమం లో ప్రాజెక్ట్ మేనేజర్ దీప, ఆపరేషన్ మేనేజర్ సంతోష్ కుమార్, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, రూట్ ఆఫీసర్ తేజస్వరూప, సీనియర్ క్యాషియర్ సురేందర్ రెడ్డి రూట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**- నామినేటెడ్ పదవులలో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వండి**

**- సింగిల్ విండో ఎన్నికల్లోనూ బీసీ లకు రిజర్వేషన్లు కల్పించాలి**

**- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సమగ్ర కులగణన చేపట్టిందని, దాని ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు పెంచాలని కోరారు.రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు.ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీల హృదయాల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకుంటారని ఆశిస్తున్నామన్నారు. నామినేటెడ్ పదవుల విషయంలో ఉమ్మడి జిల్లా బీసీ నాయకులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇప్పటివరకు రాష్ట్ర స్థాయి పదవులు దాదాపు 10 మందికి ఇవ్వగా అందులో ఒక్క పదవీ కూడా బీసీలకు ఇవ్వలేదని, ఈ విషయంపై ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు.త్వరలో భర్తీ చేయనున్న ప్రభుత్వ పదవులలోనైనా బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డిని కోరారు. సింగిల్ విండో ఎన్నికల్లో డైరెక్టర్లకు రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వాలు అధ్యక్షులకు మాత్రం కల్పించలేదని, దీంతో రాష్ట్రమంతటా ఒకే సామాజిక వర్గం వారు ఆధిపత్యం చెలాయిస్తూ ఎస్సీ,ఎస్టీ, బీసీలను రాజకీయంగా అణచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ప్రభుత్వంలో నైనా సింగిల్ విండో ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.బీసీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగడంతో పాటు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. బీసీలను ఐక్యం చేసేందుకు త్వరలో ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా బీసీల చైతన్య యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, పెద్ద మందడి మండల అధ్యక్షుడు రమేష్ సాగర్, నాయకులు రాఘవేందర్ గౌడ్, దేవర శివ, రామన్ గౌడ్, వసంత చారి, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## అడ్డాకులలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా అడ్డాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి ఆధ్వర్యంలో డ్రాయింగ్ టీచర్ భాస్కరాచారి పర్యవేక్షణ లో డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. పోటీలలో 34 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కాగా పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ఆదివారం ఘనతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేస్తారు

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్సులు పంపిణీ

### - గాంధీజీ సంఘం అధ్యక్షులు పరంజ్యోతి



**చారకొండ: మేజర్ న్యూస్** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకోని, మండలంలోని జూపల్లి జడ్పీఎచ్ఎస్ పాఠశాల ఆరోవ తరగతి విద్యార్థులకు జూపల్లి గాంధీజి యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని పెద్దలు సహకారంతో స్పోర్స్ డ్రస్లను పంపిణి చేశారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షులు పరం జ్యోతి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అవసరం అయ్యే క్రీడా సామాగ్రీ తదితర వాటిని సంఘం అద్వర్యంలో ఏర్పాటుకు కృసి చేస్తామన్నారు. విద్యార్థులకు గ్రామంలో పెద్దల సహకారంతో స్పోర్ట్స్ డ్రస్లను పంపిణి చేయడంతో పాఠశాల ఉపాధ్యాయుల బృదం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలేమియా, నాయకులు బిక్షపతి యాదవ్, బాల్రాజు, రాములు యాదవ్, శ్రీరాములు, వెంకటయ్య గౌడ్ ఉన్నారు.

## విద్యార్థులకు బూట్లు పంపిణీ



**జడ్చర్ల మేజర్ న్యూస్:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు నక్కలబండ తాండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వార్డు కౌన్సిలర్ చైతన్య చౌహన్ శనివారం బూట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పాదయాత్రలో హామీ ఇచ్చిన ప్రకారం ప్రతి విద్యార్థికి బూట్లు అందిచే కార్యక్రమం నక్కలబండ తండాలో నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిసెల్ స్టేట్ కన్వీనర్ గోపాల్ నాయక్, కిషన్ నాయక్, మహిళా నాయకురాలు నీలవేణి,తాండవాసులు భీమ్లానాయక్, రాజు నాయక్, వెంకటేష్, హరిచందర్, గోపాల్, యువ నాయకులు శేఖర్, సూర్య చౌహన్, శివరాజ్, పవన్ నాయక్, భానుచందర్, ఎస్ ఎమ్ సి ఉపాధ్యకురాలు పుష్ప, శాంతమ్మ పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదానం చేద్దాం



**జడ్చర్ల మేజర్ న్యూస్:** మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా సి.లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదానం చేద్దామని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, మాజీ జడ్పిటిసి కోడుగల్ యాదయ్య పేర్కొన్నారు. రక్తదాన శిబిరం ఫిబ్రవరి 3 న ఉదయం 9-00 గంటలకు ప్రేమ్ రంగ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి నివాసంలో శనివారం టిఆర్ఎస్ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేస్తామన్నారు. తాము ఇచ్చే రక్తం ఆపదలోఉన్నమరొకరిప్రాణం కాపాడుతుందని అన్నారు. మాజీ మార్కెట్ చైర్మన్ పిట్టల మురళి, శ్రమశక్తి అవార్డ్ గ్రహీత చాంద్ ఖాన్, పార్టీ నాయకులు నాగిరెడ్డి, ఇంతియాజ్ ఖాన్, కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, ప్లంబర్ సంఘం కార్యదర్శి విజయ్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాజు, ఆటో యూనియన్ అధ్యక్షుడు ఆజు,తాపీ మెస్త్రీల సంఘం నాయకులు చీకురి వెంకటేష్, వెంకట్ రమణ, కరాటే శ్రీను, పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలుకు నేడు అట్టహాసంగా శ్రీకారం

### - అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను నేడు ఆదివారం నుండి ప్రారంభించ నున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.ప్రతి మండలం లో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా పండుగ వాతావరణం లో ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రతిష్ఠాత్మక నాలుగు పథకాల అమలు గురించి చేపట్టవలసిన చర్యల గురించి తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి నియోజక వర్గ ప్రత్యేక అధికారులు,మండల ప్రత్యేక అధికారులు,ఎం.పి.డి. ఓ.లు,తహశీల్దార్ లు,ఎం.పి. ఓ లు,వ్యవసాయ అధికారులు, ఏ.పి. ఓ లతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించి నేడు ఆదివారం ప్రారంభించనున్న పై నాలుగు పథకాల ప్రారంభం పై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాలెం డిగ్రీ కళాశాలలో విజయవంతం అయిన గణితశాస్త్ర జాతీయ స్థాయి వర్క్ షాప్



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాలలో శనివారం నిర్వహించిన జాతీయ స్థాయి వర్క్ షాప్ విజయవంతం అయింది. వర్క్ షాప్ చైర్మన్, కన్వీనర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు ఆద్వర్యంలో గణిత శాస్త్రం పాత్ర మరియు ఆవిష్కరణలు పై జాతీయస్థాయి వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా హాజరైన గణితశాస్త్ర పరిశోధకులు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ కె.రమేష్ బాబు గణిత నమూనా తయారీ మరియు దాని అనువర్తనాలలో ఆవిష్కరణలను వివరించారు.ఇంజనీరింగ్, జీవశాస్త్రం, ఆర్థిక శాస్త్రం మరియు పర్యావరణ శాస్త్రం వంటి విభిన్న రంగాలలో వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో గణిత నమూనా తయారీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.గణిత నమూనా తయారీ యొక్క ప్రాథమికాలను అర్థం చేసుకోవడానికి. గణిత నమూనా తయారీలో వినూత్న విధానాలను అన్వేషించడానికి. వివిధ విభాగాలలో గణిత నమూనా తయారీ యొక్క అనువర్తనాలను వివరించారు. వర్క్ షాప్ చైర్మన్, కన్వీనర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు మాట్లాడుతూ గణితం మానవులతో పరిశోధన మరియు విశ్లేషణ యొక్క విత్తనాన్ని నాటుతుందని, గణిత పరిశోధన సమాజానికి అధ్యయనాలు మరియు పురోగతిలో కూడా సహాయపడుతుందని అన్నారు. మనల్ని ప్రగతిశీల దేశంగా మార్చే వివిధ పరిశోధన విజయాలకు గణితం ప్రధానమైందని తెలిపారు.అనంతరం కళాశాల విద్యార్థులు గణితశాస్త్ర అనువర్తనాల పై ప్రదర్శించారు. ఈ వర్క్ షాప్ లో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మజ, లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ, శివ, డాక్టర్ రాధా కుమారి, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, మనోజ్ కుమార్, వెంకటేష్, రవికుమార్, రమేష్, యాదగిరి, మహేశ్వర్ జి, ప్రకాష్ బాబు, ప్రవళిత, అధ్యాపకేతర బృందం అక్బర్, కురుమయ్య, బాలస్వామి, నగేష్ వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో యూపీ పీఠాధిపతుల పర్యటన - ధార్మిక సదస్సుకు హాజరు



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఉత్తరప్రదేశ్ రాష్టం మకన్ పూర్ లో గల ప్రసిద్ధ హజ్రత్ మదార్ ఉల్ ఆలేమీన్ రజిఅల్లాహు అనుహు దర్గా ప్రధాన పీఠాధిపతి సయ్యద్ మొహమ్మద్ ముజిబుల్ బాఖి , ఉప పీఠాధిపతి మౌలానా జఫర్ ముజిబుల్ బాఖి , ముఫ్తీ ఖైసర్ రజా హనాపి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు మజీదుల్లో పాల్గొని ప్రసంగించారు. అబ్దుల్ ఖాదర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చివరగా రాత్రి హజ్రత్ బర్హానే బాద్ షా దర్గా ఆవరణలో జరిగిన సిద్రతుల్ మున్ తహ ధార్మిక సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలిండియా సున్ని ఉల్మా మషాయఖ్ బోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా మొహసిన్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ తన ఆహ్వానం మేరకు పీఠాధిపతులు జిల్లా కేంద్రానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మఖనపూర్ హజ్రత్ మదార్ ఉల్ అలేమీన్ జిందాషా మదార్ ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం 242 హిజ్రిలో సిరియా ప్రాంతంలో జన్మించినట్లు తెలిపారు. 9 ఏళ్ల వయస్సులో హాపిజే ఖురాన్ పూర్తిచేసినట్లు తెలిపారు. ప్రపంచమంతా తిరుగుతూ 282 హిజ్రీలో ఇండియాకు వచ్చి యూపీ మకన్ పూర్ లో స్థిరపడినట్లు తెలిపారు. దర్గా ఉర్సు వేడుకల్లో దేశంతోపాటు పలు ప్రాంతాలతోపాటు ప్రపంచంలోని పలు దేశాలకు చెందిన భక్తులు హాజరవుతారని తెలిపారు. ఈ దర్గా పీఠాధిపతులు జిల్లా కేంద్రానికి వచ్చి ప్రత్యేక సందేశం, దువా చేయడం గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో మతపెద్దలు అమీనుద్దీన్ ఖాద్రీ, డాక్టర్ గియాస్ పాషా హకం షర్ఫీ, సాదుల్లా జూనేది, హాఫిజ్ వారిస్ పాషా, డాక్టర్ ఫహిం, ఎంఎ.నయీం అన్సారీ, డాక్టర్ ముజ్ మీర్ ఖలిక్, అబ్దుల్ రహిమాన్ మదారి, ఇబ్రాహీం షర్ఫీ, సుబుర్ జుబేది, అజీజ్ మాదూం , అబ్దుల్లా సున్ని పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత



**కొత్తకోట మేజర్ న్యూస్** : రైతులతో ప్రభుత్వం కొన్న సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని కొత్తకోట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాసిల్దార్ వెంకటేశ్వర్లు ప్రతిభద్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రైతులకు కష్టించి పండించిన సన్న వడ్లకు కొంతమంది మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఇచ్చారని మిగతా రైతులకు కూడా పూర్తిస్థాయిలో ఇవ్వాలని.. రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని.. లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన రైతుల పక్షాన ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం ఎంత దూరమైనా వెళ్తామని కోరుకుంటూ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, మాజీ సిడిసి చైర్మన్ భీసం చెన్నకేశవరెడ్డి, కౌన్సిలర్ అయ్యన్న ,మాజీ సర్పంచులు లక్ష్మణ్ నాయక్, బాలు నాయక్, రాములు, అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, వైస్ చైర్మన్ యాదగిరి, టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు పసుపుల నెహ్రు , యూత్ నాయకులు సతీష్ ,ప్రశాంత్ ,నరసింహ, మహేష్, ఎల్లంపల్లి శేఖర్ రెడ్డి, రాజకుమార్, వహిద్, శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కరాటే మార్షల్ ఆర్ట్స్‌తో దేహదారుఢ్యం పెంపు

**- కింగ్ షోటోకాన్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ**

**- విద్యార్థులకు బెల్ట్ ల ప్రదానం**



**పాలమూరు మేజర్ న్యూస్:** కరాటే మార్షల్ ఆర్ట్స్ తో దేహదారుఢ్యం పెంపొందుతుందని కింగ్ షోటోకాన్ కరాటేడూ ఇండియా ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో శనివారం విద్యార్థులకు బెల్టులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే లో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వివిధ బెల్టులు అందజేసినట్లు తెలిపారు. ఉమ్మ ఖిజ్రా బేగం గ్రీన్ నుంచి బ్లూ బెల్టు, కె.తనిష్ ఎల్లో నుంచి అరెంజ్ బెల్ట్, మహ్మద్ ఇబ్రెజ్ వైట్ నుంచి ఎల్లో, మహ్మద్ బిలాల్ అజం వైట్ నుంచి ఎల్లో బెల్టులు పొందినట్లు తెలిపారు.

## సైన్స్ ఫెస్టివల్‌లో పాలమూరు విద్యార్థి ప్రతిభ



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పాండిచ్చేరిలో ఈనెల 20వ తేదీ నుంచి 25 వరకు జరిగిన దక్షిణ భారతదేశ సైన్స్ ఫెస్టివల్ లో తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన జిల్లా విద్యార్థి వరుణ్ చక్రవర్తి 8వ తరగతి, ఎం .పి .హెచ్. ఎస్ , చిన్నరేవల్లి విద్యార్థి వ్యక్తిగత విభాగంలో "మ్యాథ్స్ బేసిక్ కాన్సెప్ట్ బోర్డ్ " అనే ప్రాజెక్టు దక్షిణ భారతదేశ స్థాయి బెస్ట్ పర్ఫార్మెన్స్ ప్రైజ్ ను గెలుచుకొన్నారని డిఈఓ ప్రవీణ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రియత ర్శిని, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, పుదుచ్చేరి, పుదుచ్చేరి స్పీకర్ శెల్వం, పుదుచ్చేరి విద్యాశాఖ మంత్రినమఃశివాయ నుండి అందుకోవడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ , జిల్లా సైన్స్ అధికారి బి .శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలియజేస్తూ దీనిని సాధించిన విద్యార్థికి, గైడ్ టీచర్ కు, పాఠశాల హెడ్మాస్టర్ కు అభినందనలు తెలియజేశారు.

## విద్యా నిధికి 11వేల చెక్కు అందజేత



**పాలమూరు మేజర్ న్యూస్ :** 11వ వార్డు పాతపాలమూర్ కి చెందిన కాంగ్రెస్ యువనాయకులు రమేష్ బాబు (మహేష్ బాబు )సోదరుడు "శివరాం-లిఖిత" కుమార్తె "శల్వికా శివరాం" మొదటి జన్మదినాన్ని పురస్కరించుకొని మహబూబ్నగర్ విద్యానిధికి పదకొండు వేల ఒక వంద పదకొండు రూపాయల చెక్కునుశనివారం మహబూబ్నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డికి శనివారం అందజేశారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ మారుగల్ల సాయిబాబా, మహబూబ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న బాలయ్య-సరోజ" దంపతులు పాల్గొన్నారు.

## ఓటు వజ్రయుదం లాంటిది : తహసిల్దార్ ఎల్లన్న



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్,**ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు దానిని భారంగా కాకుండా బాధ్యతగా భావించినప్పుడే మహనీయులు కలలు కన్నా సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని మండల తహసిల్దార్ ఎల్లన్న అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో జడ్పి ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులచే ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పురవీధుల గుండా బయలుదేరి బస్టాండు కూడలిలో ఆయన మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం లాంటిదని దానిని సమర్థవంతమైన నాయకుని ఎన్నుకునేందుకు ఉపయోగించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులచే ప్రతిజ్ఞను చేయించారు.ప్రతి ఒక్కరు ఓటు హక్కును బాధ్యతగా స్వీకరించి మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని, ఓటు హక్కు పై ప్రజలకు వివరించే బాధ్యత విద్యార్థులపై ఉందని కళాశాల ప్రిన్సిపల్ ప్రసన్న రాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, ఆర్ ఐ శశికిరణ్ పాల్గొన్నారు.

## ప్రాపర్టీ నేరాల నియంత్రణ కు ప్రత్యేక దృష్టి సారించాలి : జిల్లా ఎస్.పి డి.జానకి



**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** ఇన్వెస్టిగేషన్ ప్రక్రియలో పూర్తి పారదర్శకతతో నేరస్తులకు శిక్ష పడే విధంగా పనిచేయాలని కన్వెక్షన్ శాతం, ప్రాపర్టీ నేరాల నియంత్రణ కు ప్రత్యేక దృష్టి సాధించాలని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో డీఎస్పీ, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో యు.ఐ కేసులు, గ్రేవ్ యు.ఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ ఎస్టీ,యు.ఐ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, పి.ఓ.సి.ఎస్.ఓ, కేసుల పరిష్కారం, ఎన్.డి.పీ.ఎస్ యాక్ట్ కేసులపై నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ల వారిగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ, సిఐల స్థాయిలో రివ్యూ చేసి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ లో ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని తెలిపారు. ప్రాపర్టీ కేసులలో ప్రివెంట్ యాక్షన్ తీసుకోవాలి. పాత నేరస్థులపై నిఘా ఉంచి జైలు నుండి రిలీజ్ అయ్యే వారి కదలికల పై పర్యవేక్షణ ఉండాలని జిల్లా పరిధిలో జరిగిన నేరాల మాదిరిగా ఒకేలా పక్క జిల్లాలో జరిగినవా లేదా అని తెలుసుకోవాలి నిందితులను పట్టుకొన్నారా అనే వివరాలు తెలుసుకోవాలి. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా, వైట్ కాలర్ నేరాలను, ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాల అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ పనితీరు ఫీడ్ బ్యాక్ కోసం ఏర్పాటు చేసిన %ు=% క్యూ ఆర్ కోడ్ పోస్టర్స్ ను ఏర్పాటు చేసిన ప్రజలకు అవగాహనా కల్పించి గతం సంవత్సరం కంటే ట్రాఫిక్, ఎన్ఫోర్స్మెంట్ శాతం పెరగాలి, నేరాల శాతం తగ్గాలి. పెండింగ్ ట్రయల్ గ్రేవ్ కేసులలో వాదనల సమయం లో తప్పనిసరిగా షో టీం లు గౌరవ కోర్ట్ కు హాజరై పబ్లిక్ ప్రాసిక్యూటర్ తో మాట్లాడి నిందితులకు తప్పక శిక్ష పడేలా కృషి చేయాలి. బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహింస్తూ, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించి ప్రజల సమస్యలను చట్టపరిదిలో తీర్చాలని, ప్రజావాణి, సి.సి.సి ద్వారా వచ్చిన పిటిషన్ లు త్వరితగతిన విచారణ జరిపి చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా దానికి సంబందించిన రిప్లై లను పంపించాలి. ఎన్.బి.ఢబ్లు. ఎగ్జిక్యూట్ కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేసుకొని సర్కిల్ వైస్ ఎగ్జిక్యూట్ చేయాలి, మొదట జిల్లా పరిధిలోని, రెండు రాష్ట్ర పరిధిలో, ఇతర రాష్ట్రాలకు సంబంధించిన పెండింగ్ ల్లను విభజించి ఒక ప్రణాళిక ప్రకారం ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. రోడ్డు సేఫ్టీ ట్రాఫిక్ రూల్స్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో చైతన్యం కల్పించాలి. స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలి. ఈ చాలన్స్, రోడ్డు ప్రమాదలకు ప్రధాన కారణం అతి వేగం కావున స్పీడ్ గన్ తో అతివేగం తో ప్రయాణం చేసే వారికి జరిమానాలు విధించాలి అని సూచించారు. సైబర్ నేరాల సంఖ్య ఎక్కువగా పెరుగుతున్నాయి, రూరల్ ఏరియాలలో ప్రతి గ్రామం, పట్టణ ప్రాంగణములో ప్రతి వార్డ్ లు వదలకుండా సైబర్ క్రైమ్ అవగాహన కల్పించాలని తెలిపారు. నేరస్తులకుశిక్షలు పడుటకు కృషిచేసిన కోర్టు మానిటరింగ్ అధికరిణీలు ఉమెన్ ఎస్.ఐలు బి.సుజాత, అరుణ, కోర్టు లైసన్ అధికారులు బి. నాగిరెడ్డి, హెచ్.సి సి.నర్సింలు, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ అబ్దుల్ ముజీబ్, కె. కృష్ణయ్య యాదవ్, యాసిన్, లకు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డిసిఆర్బి డీఎస్పీ రమణా రెడ్డి, సి.ఐ లు, ఇన్స్పెక్టర్ ఎస్.హెచ్.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## కాడెద్దుల బల ప్రదర్శన పోటీలకు 1,10,116 రూపాయల విరాళం

**- బిఆర్ఎస్ పార్టీ దళిత నాయకుడు దండు అయ్యప్ప**





**నర్వ మేజర్ న్యూస్:** ఒంగోలు జాతి కాడెద్దుల బండలాగుడు పోటీలకు 1,10,116/-రూపాయల విరాళం ప్రకటించిన..నర్వ మండల బి.ఆర్.ఎస్ పార్టీ దళిత నాయకుడు దండు అయ్యప్ప. ఫిబ్రవరి మాసంలో రాంపూర్ గ్రామ సమీపాన ఉన్న శ్రీ శ్రీ శ్రీ సద్గురు శరణు గురు శంకరలింగ మహారాజ్ మఠంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ శుభ సందర్భంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు 2025 ఫిబ్రవరి మాసంలో జరుగు బ్రహ్మోత్సవాలలో ఒంగోలు జాతి కాడెద్దుల బల ప్రదర్శన బండలాగుడు పోటీలు ఆరుపళ్ళ విభాగం నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి పోటీలకు నర్వ మండల కేంద్రానికి చెందిన నర్వ మండల బి ఆర్ ఎస్ పార్టీ దళిత నాయకుడు దండు అయ్యప్ప శ్రీశ్రీశ్రీ సద్గురు శరణు గురు శంకర లింగ మహారాజ్ మఠం కమిటీ సభ్యులు రాంపూర్ గ్రామ పెద్దల కోరిక మేరకు ఒంగోలు జాతి కాడెద్దుల బండలాగుడు పోటీలకు వారు అడిగిన మాటను స్వీకరించి తనవంతుగా సహాయంగా 1,10,116/-రూపాయలను విరాళంగా రాంపూర్ గ్రామ పెద్దలు శ్రీశ్రీశ్రీ సద్గురు శరణు శంకర సిద్దా లింగ మహారాజ్ మఠం కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నర్వ మండల బి.ఆర్.ఎస్ పార్టీ దళిత నాయకుడు దండు అయ్యప్ప మాట్లాడుతూ వచ్చే ఫిబ్రవరి మాసంలో శ్రీశ్రీశ్రీ శరణ సద్గురు శంకర లింగ మహారాజ్ మఠంలో జరుగు జాతర బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీ సభ్యులకు తెలియజేశారు.

## ప్రజా పాలన గ్రామసభలు విఫలమే

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకేనా..? - కాచ్ వార్ గ్రామ మాజీ ఎంపిటిసి గవినోళ్ల బలరాం రెడ్డి**



**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాల పేరుతో గ్రామ సభలను నిర్వహించి,లబ్ధిదారులను సెలెక్ట్ చేయని గ్రామసభలెందుకని, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకేనా అని కాచ్ వార్ మాజీ ఎంపీటీసీ గవినోళ్ల బలరాంరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా గ్రామ సభలను నిర్వహిస్తూ..ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్ చేసి, ఆ పేర్లను మాత్రమే చదువుతున్నారని, గ్రామానికి ఎందరు లబ్ధిదారులను సెలెక్ట్ చేశారో చెప్పకుండానే, ఆ లిస్టును కాంగ్రెస్ నాయకులకు అప్పజెప్పడంతో..వారు డబ్బులు ఇచ్చిన అనర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీలను తుంగలో తొక్కుతుందన్నారు. రైతు రుణమాఫీ సరిగా చేయకుండా రైతు బంధు వెయ్యకుండా రైతులను మోసం చేసిందని, గుంట భూమిలేని కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని చెప్పి కొర్రీలు పెడుతుందని మండిపడ్డారు. గ్రామసభలలో అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా..కాంగ్రెస్ నాయకులకే పెత్తనం అప్పజెప్తున్నారని ఆరోపించారు. ఈ తతంగానంత ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాలి - స్వామి శివయ్య





**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని మాణిక్య గిరి స్వామి శ్రీ శివానంద స్వామి అన్నారు.శనివారం నారాయణపేట పట్టణం స్థానిక గొడుగు గేరి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం దగ్గర సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ ఘనంగా జరిగింది. సందర్భంగా స్వామి మాట్లాడుతూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత గురించి చెప్పారు, హనుమాన్ చాలీసా ప్రాము ఖ్యతను గూర్చి భక్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలోహిందూ ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్. రాంబాబు, ఆర్.ఎస్.ఎస్. నగర సంఘ చాలక్ డాక్టర్. మదన్ మోహన్ రెడ్డి,విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి ప్రవీణ్ , ఉపాధ్యక్షులు కన్న శివకుమార్, బజరంగ్దళ్ కార్యదర్శి శ్రవణ్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
26 జనవరి 2025

## ఘనంగా బిఎల్ఎఫ్ 7వ ఆవిర్భావ దినోత్సవం



**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** విద్య వైద్యం రంగాన్ని బలోపేతం చేయాలి బహుజన లెఫ్ట్ పార్టీ రాస్త్రా ఉపాధ్యక్షుడు శ్రీ ఎలిమినేటి శ్రీశైలం డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య రంగాన్ని బలోపేతానికి తగిన నిధులు కేటాయించాలని బిఎల్పి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ ఎలిమినేటి శ్రీశైలం డిమాండ్ చేశారు. బిఎల్ఎఫ్ ఏడవ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా అధిష్టానం పిలుపుమేరకు అందులో భాగంగా శనివారం అచ్చంపేట పట్టణంలో బిఎల్పి కార్యాలయం వద్ద జరిగిన బిఎల్ఎఫ్ జండా ఆవిష్కరణ బిఎల్పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎంఎం గౌడ్ కార్యక్రమంలో పాల్గొని ,వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్య వైద్య రంగా అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లను సిబ్బంది నియమించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు విద్య వైద్య రంగాన్ని బలోపేతానికి చర్య తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర ఉమ్మడి మహబూబ్నగర్ అధ్యక్షులు బాలస్వామి, సుందరం, బరిపట్టి బుగ్గన, మైనార్టీ మహిళ రేష్మ గారు, గిరిజన మహిళలు సరోజ, సునీత, ప్రమీల ,ఇమ్మడి వెంకటయ్య తదితర బి ఎల్ పి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మక్తల్ వ్యవసాయ మార్కెట్లో కొనుగోలు ప్రారంభం



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం కందులు, వడ్లు వివిధ రకాల ధాన్యాల కొనుగోలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... రైతులకు రాధా ట్రేడింగ్ కంపెనీ, మారుతీ ట్రేడింగ్ కంపెనీ దుకాణ యజమానుల ద్వారా వడ్లు క్వింటాల్ కు 2365/-రూ.కందులు క్వింటాల్ కు రూ.6800/-రూ,,ధర పలకడం జరిగింది అని ఈ దుకాణమును మార్కెట్ కమిటి చైర్ పర్సన్ గవినోల్ల రాధా, కార్యదర్శి సిబ్బంది పర్శిలించడం జరిగింది. ఈ కొనుగోలు పక్క రాష్ట్రమైన కర్ణాటకకు వెళ్ళకుండా మఖ్తల్ మార్కెట్ యార్డులో క్రయ విక్రయాలు జరుగుతున్నాయని ముందు ముందు మరింతగా మక్తల్ వ్యవసాయ మార్కెట్ను అభివృద్ధి చేయుటకు కృషి చేస్తాము అని మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి అన్నారు.

## ఉత్తమ ఎన్నికల విధులకు పురస్కారం అందుకున్న ఆర్డీఓ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఓటర్ల జాబితా నవీకరణ విధుల్లో అత్యుత్తమ సేవలందించిన నారాయణ పేట జిల్లా ఆర్డీఓ పి రామచందర్ శనివారం జిల్లా కలెక్టర్ చేత బెస్ట్ ఎలక్ట్రల్ ప్రాక్టీస్ అవార్డు అందుకున్నారు. ఈ సంధర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఓటర్ల జాబితా నవీకరణ విధుల్లో అత్యుత్తమ సేవలందించిన ఆర్డీఓ కు బెస్ట్ ఎలక్టోర్రల్ అవార్డుల అందుకోవడం అభినందనలు తెలిపారు. ఆర్డీవో రామచందర్ మాట్లాడుతూ ఈ అవార్డు తో తన బాధ్యతలను మరింత పెంచిందన్నారు. ఆర్డీఓ కు కార్యాలయ సిబ్బంది పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## 27 న నారాయణపేట జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కబడ్డీ సీనియర్ పురుషుల జట్టు ఎంపిక పోటీలను ఈనెల 27న నిర్వహిస్తున్నట్లు కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి, నిర్వహణ కార్యదర్శులు తిరుపతి రెడ్డి, వెంకటప్ప లు ఒక ప్రకటనలు తెలిపారు. ఫిబ్రవరి 4 వ తేదీ నుండి 7వ తేదీ వరకు అదిలాబాదులో నిర్వహిస్తున్న అంతర్ జిల్లా కబడ్డీ పోటీల్లో నారాయ ణపేట జిల్లా తరపున పాల్గొన నున్న క్రీడాకారుల ఎంపికలను నారాయణపేట మినీ స్టేడియంలో నిర్వహిస్తు న్నట్లు తెలిపారు ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు 85 కిలో ల లోపు బరువు ఉండాల ని ,తమ ఆధార్ కార్డు తది తర ధ్రువపత్రాలు వెంట తెచ్చుకోవాలన్నారు వివరాలకు క్రింది నెంబర్ 9908933358, 9491489754 లకు సంప్రదించాలని సూచించారు.

# విద్యార్థినిని చెప్పుతో కొట్టిన ఉపాధ్యాయుడు విద్యార్థినికి గాయాలు

**- ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేసిన తల్లిదండ్రులు**
**- కొండనాగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉద్రిక్త వాతావరణం**
**- ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసిన విద్యాశాఖ అధికారులు**



**లింగాల (బల్మూర్) మేజర్ న్యూస్:** ఎంతో సహనం పాటించాల్సిన పవిత్రమైన వృత్తిలో ఉన్న ఉపాధ్యాయుడు తన విచక్షణ సహనాన్ని కోల్పోయి విద్యార్థినిపై చెప్పు విసిరిన ఘటనలో బాలికకు గాయం కావడంతో కోపోద్రిక్తులైన విద్యార్థినిల తల్లిదండ్రులు సదురు ఉపాధ్యాయుడిని దేహశుద్ధి చేసిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలం కొండనాగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం తీవ్ర కలకలం రేపింది. విద్యార్థినిలు,వారి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం కొండనాగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిలలో ఒకరు తనను చూసి నవ్వుతున్నదని భావించిన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థినిపై చెప్పు విసరగా అది కాస్త నవ్వని మరో విద్యార్థినికి తగలడంతో మెడకు గాయమైంది. అంతటితో ఆగకుండా ఆ ఉపాధ్యాయుడు నవ్విన విద్యార్థినిపై చేయి చేసుకున్నాడు. సంఘటన బయటకు పొక్కకుండా హెచ్ఎం, బల్మూర్ మండల ఇన్చార్జి ఎంఈఓ విష్ణుమూర్తి ఉపాధ్యాయుడిచే విద్యార్థినులకు శుక్రవారం క్షమాపణ చెప్పించాడు. కాగా విషయం తెలుసుకున్న విద్యార్థినిల తల్లిదండ్రులు కోపోద్రికులై శనివారం పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి పై చేయి చేసుకుంటూ దేహశుద్ధి చేయడంతో పాఠశాల ఆవరణలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సంఘటన తీవ్రతను గుర్తించిన రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఎంఈఓ విష్ణుమూర్తి నివేదికల ఆధారంగా విద్యార్థిని చెప్పుతో కొట్టిన అంగ్లాన్ని బోధించే ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి (స్కూల్ అసిస్టెంట్ )ని విధుల నుండి సస్పెన్షన్ విధిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రభుత్వ ఆస్పత్రి కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

## -వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్కు ఏఐటీయూసీ వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఏఐటీయూసీ నాయకులు పి సురేష్ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ను శనివారం హైదరాబాదులో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రెక్కాడితే తప్ప డొక్కాడని కార్మికులకు 4 నెలలుగా వేతనాలివ్వక పోవడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వైద్య విధాన పరిషత్ పరిధిలో జనరల్ ఆస్పత్రులు, జిల్లా అస్పత్రులు,ఏరియా సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నేటి వరకు వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పారిశుద్ధ్య, సెక్యూరిటీ,పేషంట్ కేర్,సూపర్వైజర్ కార్మికులకు సకాలంలో వేతనాలివ్వడంలో నిర్లక్ష్యం తగదన్నారు. వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న సంబంధిత ఏజెన్సీ కాంట్రాక్టర్లపై చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల సంక్రాంతి పండుగ పూట కార్మికులు పస్తు లుండాల్సిన దుస్థితిత లెత్తిందన్నారు. వేతన విషయంపై ఏజెన్సీ కాంట్రాక్టర్లను అడిగితే ప్రభుత్వం నుండి బడ్జెట్ రావడం లేదని డొంక తిరుగుడుసమాధానమిస్తున్నారని వాపోయారు.వేతనాలలు లేక ఆకలి తో అల్లాడుతున్న కార్మికులకు వెంటనే వేతనాలిచ్చి ఆదుకోవాలని లేదంటే ఆందోళన తప్పదని వివరించారు.కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న ఏజెన్సీ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రత్యేకంగా కోరారు.తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ స్పందిస్తూ వేతన బడ్జెట్ కోసం వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి వారం రోజులో పెండింగ్ వేతనాలాందిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజల చేతిలో వజ్రాయుధం ఓటు : తహసిల్దార్ శ్రీనివాస్



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** 1950 జనవరి25న భారత ఎన్నికల సంఘం స్థాపన దినోత్సవం పురస్కరించుకొని,ప్రతి సంవత్సరం జనవరి25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా భారత ప్రభుత్వం వేడుకలు నిర్వహిస్తారు.ఈవేడుకల ఉద్దేశం ఓటరు నమోదును,ముఖ్యంగా కొత్త ఓటర్లను ప్రోత్సహించడం,18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు సులభతరం చేసి దేశంలో ఓటర్ల సంఖ్య పెంచడం.జనవరి 25ను దేశంలోని ఓటర్లకు అంకితం చేయబడింది,భారత ఎన్నికల ప్రక్రియలో యువతకు సమాచార అవగాహన కల్పించడానికి ఈదినోత్సవాన్ని జరుపుకుంటారు.శనివారం మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో ఎంపీడీవో జయరాం నాయక్,ఎంఈఓ నాగ్యా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ"2025 జనవరి1నాటికి"18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని,ఓటరు భారత రాజకీయ వ్యవస్థలు శక్తివంతమైన తీర్పుని,ఓటు అనే ప్రక్రియ ప్రజల చేతిలో"వజ్రాయుధంలా చాలా శక్తివంతమైందని"ఓటును ఉపయోగించి,ప్రజాస్వామ్యములో"ప్రజల చేత,ప్రజల కొరకు,ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వంని"నిర్మించడానికి ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే ముఖ్యమైన సాధనం అని అన్నారు.ఈకార్యక్రమంలో మండల డిటి గాయత్రి,ఆర్ఐ.కేసి కిరణ్ కుమార్,పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సురేష్,మండల ప్రభుత్వ అధికారులు,మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు,ఉపాధ్యాయులు నాయకులు,యువత,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఓటరు దినోత్సవం




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** దేశం ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు సాగడంతో పాటు అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి సాగించాలంటే ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ వనపర్తి జిల్లా పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని, విద్యార్థులకు ఓటర్ల నమోదు ప్రక్రియ ఔన్నత్యాన్ని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు వివరించడం జరిగింది. భారతదేశంలో ఎన్నికల సంఘాన్ని , 25 జనవరి 1950 తేదీన ఏర్పరిచారు. ఎన్నికల సంఘం స్థాపన దినోత్సవం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీని జాతీయ నియోజకవర్గ దినోత్సవం గా పాటిస్తారు. దేశంలోని యువజనులు, కులం, మతం, జాతి, వర్గం, భాష ,ప్రాంతం అతీతంగా ఓటర్లుగా నమోదై, దేశ రాజకీయ పక్రియలో క్రియాశీలకంగా పాల్గొనే విధంగా వారిని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తుంది. 18 సంవత్సరాల వయసు పూర్తి అయిన వయోజనులు స్త్రీ, పురుషులు అందరూ కూడా ఓటర్ గా నమోదు చేసుకోవాలి అని తెలియజేశారు. దేశ నిర్మాణం, భవిష్యత్తు బాగుండాలంటే, ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి, ప్రజాస్వామ్యం బాగుండాలంటే యువతీ యువకులు బాధ్యతగా మంచి నాయకులను ఓట్లు వేసి ఎన్నుకోవాలి, బాధ్యతగా ఓట్లు వేయాలంటే, అందరూ తమ విధిగా ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి అని పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు కృష్ణయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్, సిబ్బంది, రెవిన్యూ డిపార్ట్మెంట్ ఆర్ ఐ, మరియు సిబ్బంది, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## నిరుపేద ఆడబిడ్డకు చేయూత : ఉప్పల




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో నివాసముంటున్న కేరళ రాష్ట్రానికి చెందిన నిరుపేద ఆడబిడ్డ పై చదువుల కోసం ఆర్థిక స్తోమత లేకపోవడంతో శనివారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ను సంప్రదించగా వెంటనే స్పందించిన ఉప్పల వెంకటేష్ 20వేల రూపాయల ను జూన జాన్సన్ కు తన అనుచరుల ద్వారా అందజేశారు, ప్రోత్సహించి చేయూతను అందించడం తో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ఉప్పల వెంకటేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ మిత్రమండలి సభ్యులు ఉన్నారు.

## వేరుశనగ గరిష్ట ధర 6630

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డుకు శనివారం వచ్చిన వేరుశనగకు కనిష్ట ధర 5002, మోడల్ ధర 5700, గరిష్ట ధర 6630 ధర పలికింది. 181 మంది రైతులు 193 క్వింటాల వేరుశనగను మార్కెట్ లో విక్రయించారు. వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో రైతులకు వసతులు కల్పించారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలకు బయలుదేరిన కల్వకుర్తి నాయకులు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలకు శనివారం కల్వకుర్తి సిపిఎం నాయకులు తరలి వెళ్లారు. బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా పొలిటికల్ సభ్యురాలు బృందాకా పొజరైతునట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఆంజనేయులు తెలిపారు, ఈ సందర్భంగా పార్టీ నాయకులు పరశురాములు జెండా ఊపి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఏపీ మల్లయ్య, బాలయ్య, మల్లారెడ్డి, తాండ్ర శీను, యాదయ్య తదితరులు ఉన్నారు.

## నిర్భయంగా ప్రతి ఓటరు వినియోగించుకోవాలి - జిల్లా కలెక్టర్ బి. ఎం .సంతోష్



**ఆలంపూర్ మేజర్‌న్యూస్:** 15వజాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రతిఎన్నికల్లో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకుంటామని జిల్లా అధికారులు, ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ప్రతిజ్ఞ గావించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఏ ఓ వీరభద్రప్ప స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు దేపల్లిలో పథకాలు ప్రారంభించనున్న ఎమ్మెల్యే



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుబంధు,రైతు ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీని అధికారికంగా మండల పరిధిలోని దేపల్లి గ్రామంలో మధ్యాహ్నం ఒంటిగంటకు జడ్చర్ల శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈకార్యక్రమానికి మండలం కాంగ్రెస్ ముఖ్య నాయకులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ అనుబంధ సంఘాలైన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మహిళా నాయకులు, విద్యార్థినాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా, నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థుల ప్రతిభ పాఠవాలను తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓబులను పల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చిరంజీవి నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తల్లిదండ్రుల సమక్షంలో పరీక్షించడం జరిగింది అదేవిధంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు కోరడం జరిగింది. ప్రతిరోజు కూడా విద్యార్థులను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపించాలని, అపార్ నమోదు విషయంలో ఉపాధ్యాయులకు సహకరించాలని తెలియజేయడం జరిగింది. దానితోపాటు జాతీయ ఓటర్ల దినోత్సవాని కూడా జరుపుకోవడం జరిగింది ప్రతి ఒక పౌరుడు ప్రజాస్వామ్యంలో శాంతంగా స్వేచ్ఛగా మతము గాని జాతి గాని కులము గాని అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యంలో భాగస్వాములై స్వేచ్ఛగా తమ హక్కులను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వసంత్ కుమార్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ కురువ సురేష్, పరమేష్, గోవింద్, గ్రామ పెద్దలు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఈ సమావేశము లో పాల్గొనడం జరిగింది.

## ఓటు వజ్రాయుధం - రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** శనివారం జాతీయ ఓటర్స్ దినోత్సవం ను పురస్కరించుకొని పరిపాలన భవన్ ముందు రిజిస్ట్రార్ డి చెన్నప్ప ఆధ్వర్యంలో అధ్యాపకులు,వాలంటీర్స్ ఓటర్స్ ప్రతిజ్ఞ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,గ్రామాలలో ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించాలని, ఓటు నమోదే కాదు ఓటు వేయించే బాధ్యత తీసుకోవాలని, పట్టణ ప్రాంతాలలో ఓటు శాతం పెంచాలని, సార్వత్రిక ఎన్నికలలో ఓటు నమోదు శాతం 50% దాటడం లేదని, ఆ 50% శాతం లో మూడు పార్టీల వ్యక్తులకు 20% దాటడం లేదని, అందుకే యువత ఎలాంటి ప్రలోభాలకు లోనుకకుండా ముఖ్యం గా డబ్బు తీసుకోకుండా ఓటు వేసే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, ప్రజాస్వామ్యం లో ఓటు ద్వారా సరైన వ్యక్తి ని ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ఓటు వజ్రాయుధం అని అన్నారు.అనంతరం ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం లో ఓ ఎస్ డీ డా మధుసూదన్ రెడ్డి ,కోఆర్డినేటర్ డా ప్రవీణ ,ప్రోగ్రాం అధికారులు డా రవికుమార్, డా అర్జున్ కుమార్ ,డా ఈశ్వర్ ,డా చిన్నాదేవి , డా శుభాషిణి ,డా స్వరూప వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ఓటుతో విలువతెలుసుకొని ప్రజాస్వామ్యం కాపాడుకోవాలి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ మహిళ అటానమస్ కళాశాలలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాణ్ణి శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఓటరు అవగాహన ర్యాలీ నిర్వ హించారు. కళాశాల ప్రాంగణంలో "ప్రతిజ్ఞ, చేయించారు. ఓటరు దినోత్సవం పురస్కరించుకొని ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు జిల్లా కలెక్టర్ విజేయంద్ర బోయి ప్రశంస పత్రాలను అంద జేశారు. ఈ కార్య క్రమం పురస్కరించుకొని ఎన్టీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి. రాజేంద్రప్రసాద్ ముట్లాడుతూ ,18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థిని విధిగా ఓటును నమోదు చేసుకోనేవాలని అవగాహన కల్పించారు. మరియు ఓటు ఉన్న ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఎల్లికలలో పాల్గొని ఓటు వేయాలి అని సూచించారు . ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి. రాజేంద్ర ప్రసాద్ స్వీప్ కన్వీనరు మద్దిలేటి ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహన్ ,పద్మ అనురాధ ,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసరు ఇమ్మానుయేలు ,మర్కొండేయ, శ్రీనివాసులు ,శ్రీవాణి అధ్యా పాకులు కిశోర్ కుమార్, మధుసూదన్ శర్మ, హరి బాబు, అనిత , కేశవర్ధాను గౌడ్, ఎన్ ఎస్ ఎస్ , ఎన్ సి సి వాలెంటీర్లు , విద్యార్థిలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం రాజేంద్రనగర్ లో గల సద్దల గుండు బిఎల్ ఓ 259,260,261, సెంటర్లో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బిఎల్ఓలు, తదితరులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. పలువురు మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ఎంతో ప్రాధాన్యత మైనదని అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిఎల్ఓ సూపర్ వైజర్ బి సత్యనారాయణ, బిఎల్ ఓ లు పద్మ , నిర్మల, హబీబా ,అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా కార్యదర్శి యాకూబ్ , న్యాయవాది మహమ్మద్ అబ్దుల్ హాది, స్టాన్లీ మోడల్ స్కూల్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన టీపీసీసీ కో-ఆర్డినేటర్ దారా భాస్కర్



**నవాబుపేట్ మేజర్ న్యూస్** ఎమ్మెల్సీ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టిపిసిసి)అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆస్ట్రేలియా పర్యటన ముగించుకొని స్వరాష్ట్రానికి విచ్చేసిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపిన నవాబుపేట్ మండలం పోమాల్ గ్రామానికి చెందిన జడ్చర్ల నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టిపిసిసి)కో-ఆర్డినేటర్ దారా భాస్కర్.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన జెడ్పీ మాజీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య



**ధరూర్ మేజర్ న్యూస్:** మండలం కేంద్రంలో యువజన కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ సుకన్య తల్లి ఎలిజబెత్ మ్మ (రంగమ్మ) అనారోగ్య కారణంగా మరణించారు ఆరోజు అందుబాటులో లేనందున ఈరోజు జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. మండల సీనియర్ నాయకులు పటేల్ శ్రీనివాసులు, డి.ఆర్.శ్రీధర్, లత్తిపురం వెంకట్రామరెడ్డి జోగులాంబ గద్వాల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్ తిరుమలేష్, యువజన కాంగ్రెస్ జోగులాంబ గద్వాల జిల్లా జనరల్ సెక్రటరీ,యేసు, వానపల్లి ప్రహ్లద్, బంగి నవీన్, అల్లపాడు గోపాల్, నర్సింహులు గద్వాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, ఇమ్మనియల్ యువజన నాయకులు, రాజేష్ ఇటక్యాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, ఓబులోనిపల్లి పర్వ, సత్యన్న, బారన అంజి, తెలుగు తిమప్ప, దారప్ప, సవరప్పా, మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న కోస్గి మున్సిపల్ కమిషనర్



**కోస్గి మేజర్ న్యూస్:** ఓటర్ నమోదు కార్యక్రమంలో సమర్థవంతం విధులు నిర్వర్తించిన కోస్గి మున్సిపల్ కమిషనర్ నాగరాజు కు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నాడు. శనివారం నారాయణ పేట్ కలెక్టర్ కార్యాలయంలో నారాయణ పేట్ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ చేతుల మీదుగా ఉత్తమ ఎలక్టోరోల్ ప్రాక్టీస్ అవార్డు 2024-25ను కమీషనర్ అందుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో సమర్థవంతంగా పనిచేయడం వలనే గుర్తింపు లభించిందని అన్నారు. అనంతరం ఉత్తమ ఎలక్ట్రోల్ అధికారిగా ఎన్నికైన ఆయనను మున్సిపల్ సిబ్బంది అభినందించారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి : తహశీల్దార్ సతీష్



**మక్తల్ మేజర్ న్యూస్** ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ నూటికి నూరు శాతం ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని మక్తల్ తహసీల్దార్ సతీష్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణ కేంద్రంలోని మినీ స్టేడియం గ్రౌండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు వివిధ పాఠశాల విద్యార్థులు,కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకొని సరైన నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ఓటు హక్కుతోనే బంగారు భవిత అన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, ఎంఈఓ అనిల్ గౌడ్, వివిధ పాఠశాల, కళాశాల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు ధరల గ్యారెంటీ చట్టం అమలు చేయాలి

### - రైతు కార్మిక సంఘాల పిలుపు

### - బైక్ ర్యాలీ విజయవంతం చేయండి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా జనవరి 26న నిరసనగా ట్రాక్టర్, సైకిల్ మోటార్ ర్యాలీలు చేయాలని సంయుక్తా కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో సైకిల్ మోటార్ ర్యాలీని రైతులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ తెలంగాణ ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, టియుసిఐ జిల్లా కార్యదర్శి బి నరసింహఏఐపీకే ఎం ఎస్ మండల అధ్యక్షుడు హాజీ మలాంగ్, పిలుపునిచ్చారు.

## ఓటు దీటైన ఆయుధం : తహసిల్దార్ మల్లారెడ్డి



**నర్వ మేజర్‌న్యూస్:** ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పకుండా సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉందని నర్వ మండల తహసీల్దార్ మల్లారెడ్డి అన్నారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నర్వ మండల తాసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు వివిధ పాఠశాల విద్యార్థులు, కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ మల్లేష్, జూనియర్ అసిస్టెంట్లు సదానంద్, ఆంజనేయులు, వెంకటేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**అమరచింత, మేజర్‌న్యూస్:** జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకుని శనివారం అమరచింత మండల కేంద్రంలో తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో అధికారులు, విద్యార్థులు జాతీయ ఫోటో దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి వెంబడి విద్యార్థులచే జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీని నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముందు అధికారులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు 18 ఏళ్లు నిండిన పౌరులు అందరు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ల చేతిలోనే దేశ భవిష్యత్తు : కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** భారత దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉన్నదని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్ట రేట్ నుంచి సత్య నారాయణ చౌరస్తా వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో జిల్లాఅధికారులు,విద్యార్థులు పాల్గొని ప్లే కార్డులు చేతబట్టి మన ఓటు %-% మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తర్వాత సత్య నారాయణ చౌరస్తా లో విద్యార్థులంతా మానవ హారం నిర్వహించారు.ఆర్డీవో రామచందర్ నాయక్ ర్యాలీ లో పాల్గొన్న వారందరిచేత ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమ%శీ%లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండి న ప్రతీ ఒక్కరికి ఓటరుగా నమోదు చేయించి, ఓటు హక్కునువినియోగించుకునేలా అవగాహన కల్పించాల న్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతం గా జరిగాయని తెలిపారు. 2023, 2024 సంవత్సరా లలో ఎన్నికల ప్రక్రియ కొనసా గిందన్నారు. ప్రతీ సంవత్సరం జిల్లాలో స్పెషల్ సమ్మర్ రివిజన్ నిర్వహించి చనిపో యిన ఓటర్ల పేర్లు తొలగించి, కొత్త ఓటర్ల పేర్లు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. నాన్ ఎలక్షన్ సిజన్ లోనూ ప్రతీ ఏటా ఓటరు జాబితాలను అప్ డేట్ చేయడంజరుగుతుందన్నారు.కేవలం ఎన్నికలకు ముందే జాబితాలో చేర్పులు మార్పు లు చేయడంతో పొరపాట్లు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 25న అవగాహన కల్పించడా నికిజాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహిస్తా మన్నారు. ఎస్ డబ్లూ ఈ ఈ పీ (స్వీప్) కార్యకలాపాలలో భాగంగా పాఠశాల కళాశాలల స్థాయిలో విద్యార్థులకు ఉప న్యాస,వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుం దన్నారు. అయితే గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం తక్కువ నమోదు అవుతుంద న్నారు. గత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో జిల్లాలోని నారా యణపేట, మక్తల్, కోస్గి పట్ట ణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం తగ్గిందని చెప్పారు. యువ ఓటర్లు, సీనియర్ సిటిజన్ ల ఓట్లు పెరగాలన్నారు. అందు కోసం అధికారులు ఓటు హక్కు వినియోగంపై అవ గాహన సదస్సులను ఏర్పా టు చేసి ఓటు ప్రాముఖ్యతను ప్రజలకు చెప్పాల్సిన అవస రం ఉందన్నారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. ఓటరు దినోత్సవ%శీ% సందర్భం గా ఇటీవలే ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కాలేజ్, పాఠశాల ల్లో విద్యార్థులకు నిర్వహిం చిన ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రాలనూ అందజేసి అభినందించారు. విద్యార్థుల తోపాటు గత ఎన్నికలలో కష్ట పడి పని చేసిన జిల్లా అధికా రులు, ఉద్యోగులు సిబ్బందికీ కలెక్టర్ ఎన్నికల కమిషన్ కు సంబంధించిన ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే 90 ఏళ్లు పైబడిన సీనియర్ ఓటర్లను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కొత్త ఓటరుగా నమోదు చేసుకున్న యువతి, యువకులకు కలెక్టర్ ఓటరు గుర్తింపు కార్డులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈ వో భాగ్యలక్ష్మి, డిప్యూటీ సీఈ వో జ్యోతి, డిఆర్డిఓ మొగుల ప్ప, డి.ఎస్.పి నల్లపు లింగ య్య, డిఇఓ గోవిందరాజులు, సీ సెక్షన్ అధికారులు అఖిల ప్రసన్న, సిఐ శివ శంకర్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, మున్సిపల్ కమిషనర్లు సునీత, భోగీశ్వర్, నాగరాజు పాల్గొన్నారు

# దేశంలో అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్లుగా నమోదు చేయడమే భారత ఎన్నికల కమిషన్ యొక్క ముఖ్య ఉద్దేశం

### - అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిది మేజర్ న్యూస్ :** దేశం లో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటర్లు గా చేర్చడమే భారత ఎన్నికల ముఖ్య ఉద్దేశం అని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు..శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మరి కుంట లోని గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నుంచి నిర్వహించిన భారీ ర్యాలీని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు జండా ఊపి ప్రారంభించారు. ఉత్సాహంగా సాగిన ఈ ర్యాలీ ఐడిఓసి లోని సమావేశ మందిరం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఐడిఓసి సమావేశ మందిరంలో అందరు " భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము" అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మంచి సమాజాన్ని నిర్మించడానికి ఓటు హక్కు సామాన్యులకు వజ్రాయుధం లాగా పనిచేస్తుందని, కాబట్టి ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవడమే కాకుండా దానిని వినియోగించుకోవాలని చెప్పారు. ప్రజాస్వామ్యంలో పేద, ధనిక, కులం, మతం తేడా లేకుండా ప్రతి ఒక్కరికి భారతీయ ఎన్నికల కమిషన్ ఓటు హక్కు కల్పిస్తుందని, కాబట్టి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. వనపర్తి జిల్లాలో 2.8 లక్షల ఓటర్లు ఉన్నారని, అందులో 50 శాతానికి పైగా మహిళ ఓటర్లు ఉన్నారని చెప్పారు. 2023, 2024 లో జిల్లాలో శాసనసభ, లోక్ సభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. లోక్సభ ఎన్నికల్లో వృద్ధులు వికలాంగులైన వారికి 205 మందికి హెూం వోటింగ్ సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఎన్నికల్లో సమర్థంగా విధులు నిర్వహించి, విజయవంతం చేయడానికి పనిచేసిన సిబ్బందిని ప్రశంసించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం జనవరి 25వ తేదీన ఏర్పడిన నేపథ్యంలో, ఈరోజును జాతీయ ఓటర్ల దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. యువ ఓటర్లను ప్రోత్సహించడం, కొత్త ఓటర్లను నమోదు చేయడం, అందరికీ సమానంగా ఓటు హక్కు కల్పించడం ఎన్నికల కమిషన్ యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. దేశంలో అర్హులైన ప్రతి ఒక్కరిని ఎన్నికల ప్రక్రియలో భాగం చేసేందుకు ఎన్నికల కమిషన్ స్వీప్ వంటి అనేక కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఎన్నికల కమిషన్ ప్రతి సంవత్సరం రెండుసార్లు ప్రత్యేక రివిజన్ కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకొని మంచి సమాజ, దేశ నిర్మాణం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా విలేజ్ ఇన్ పార్టర్షిప్ సంస్థ ప్రతినిధి నాగేంద్ర స్వామి, ట్రాన్స్ జెండర్ రమ్యరెడ్డి, ఆర్డీఏ అధ్యక్షురాలు చిన్నమ్మ థమస్, విద్యార్థులు కూడా ఓటర్ల దినోత్సవం పై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ ఓటర్లకు, తొలిసారి ఓటరుగా నమోదైన యువ ఓటర్లకు వారికి, పాత్రికేయ, దివ్యాంగ ఓటర్లకు, మహిళా ఓటర్లకు, ట్రాన్స్ జెండర్ ఓటర్లకు అధికారులు సన్మానం చేశారు. శాసనసభ, లోక్సభ ఎన్నికల్లో ఉత్తమంగా పనిచేసిన ఏఆర్ఓ లకు, ఇతర సిబ్బందికి అదనపు కలెక్టర్లు ప్రశాంసా పత్రాలతో పాటు, మెమంటోలను ప్రదానం చేశారు. అదేవిధంగా, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్లు, విద్యార్థులు, ఇతర ఎన్నికల అధికారులు, వివిధ జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే కు పటిష్ట బందోబస్తు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. శనివారం బాంబ్ నిర్వీర్య పోలీస్ బృందాము, పోలీస్ జాగిలలతో నారాయణపేట జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో, జిల్లా కోర్టు, జనసామర్థ్యం గల ప్రదేశాలలో బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో ఎక్కడైనా అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు, సంచు లు, వాహనాలు ఏమైనా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా డీఎస్పీ ఎన్ లింగయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నూతన తహసీల్దార్‌ను సన్మానించిన ఆశన్‌పల్లి కాంగ్రెస్ నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామర్ గిద్ద మండలం కు ఇటీవల వచ్చిన నూతన తహసీల్దార్ దయాకర్ రెడ్డి ని ఆశన్ పల్లి కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ భూమి సమస్య ల పరిష్కారం కు కృషి చేస్తానని అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వంతు సేవలు చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, నరేష్ రెడ్డి, భగవంతు, గోవింద్ రెడ్డి, గోపాల్ మొదలగు వారు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల కేంద్రంకు చెందిన గొల్ల వసంతపురం శంకర్ శనివారం ఉదయం 03:00 గంటల సమయంలో అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీరంగాపూర్ మండల మేఘారెడ్డి యువసేన సభ్యులు శ్రీ హరి రాజు తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకురాగా మేఘా రెడ్డి తక్షణమే స్పందించి మేఘారెడ్డి యువసేన సభ్యులను ఆదేశించగా మృతుడి కుటుంబంకు శనివారం శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మరియు సయ్యద్ వాహిద్దిన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు మరియు మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న చేతుల మీదుగా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు ,శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, మరియు మండల కాంగ్రెస్ మండల నాయకులు సయ్యద్ వాయిద్దీన్, మరియు కాంగ్రెస్ నాయకులు ఎదుట్ల శీను, మహేష్ కుమార్ గౌడ్, రాఘవేంద్ర, చింతలయ్య, శ్రీను,జె రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ డప్పు చప్పుడుతో దద్దరిల్లిన శ్రీ రంగాపూర్



**శ్రీరంగాపురం మేజర్ న్యూస్ :** శుక్రవారం లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమంలో భాగంగా శ్రీరంగాపురం మండలం చేరుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులకు శ్రీరంగాపూర్ గ్రామ మాదిగ బిడ్డలు ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. మండల సభ్యులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణలో భాగంగా లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమానికి ఫిబ్రవరి 7వ తారీఖు నాడు హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమానికి లక్షలాదిగా తరలిరావడానికి ఊరు తిరుగుతూ ప్రజలను చైతన్య పరుస్తున్న నా మాదిగ బిడ్డలు శనివారం శ్రీరంగాపురం మండల కేంద్రానికి రావడం చాలా సంతోషంగా ఉంది అని, మన మాదిగలమంతా ఏకమై లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు కార్యక్రమంలో పాల్గొని ఎస్సీ వర్గీకరణకు అందరం సహకరిద్దామని, మన శ్రీరంగాపూర్ మండల కేంద్రం నుండి దాదాపు అన్ని గ్రామాల మాదిగ బిడ్డలను తరలించడానికి మేము సిద్ధమని వారు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మాదిగ బిడ్డలు లెక్చరర్ జె కురుమూర్తి, మాజీ సర్పంచ్ బి కురుమయ్య,జె పర్వతాలు, జె ఆశన్న, కె రవి కుమార్, కె ఆంజనేయులు,జె సురేష్, జె రాముడు, జె లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవం



**గుండుమాల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవం ను పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది మరియు %దీూా% కలిసి ర్యాలీ నిర్వహించి 18 సంవత్సరాలు వయస్సు నిండిన వారితో మండల తహశీల్దార్ భాస్కర్ స్వామి గారు ప్రతిజ్ఞ చేయించారు ఇట్టి కార్యక్రమంలో మండల సిబ్బంది గిర్దావర్ వేంకట్రాములు, %జీతీ. ూాంర్% శ్రీనివాస్ గౌడ్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

## పర్మిషన్ లేని ఫిల్టర్ వాటర్ వాటిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

### - వినతి స.హ.చ. పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఫిల్టర్ వాటర్ పర్మిషన్ లేని వాటిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ కమిషనర్ సునీత మేడం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అందులో నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఫిల్టర్ వాటర్ నిర్వహిస్తున్న వారు చాలామంది ఉన్న,వాటిలో ఏ ఒక్కరు కూడా ఫిల్టర్ వాటర్ నడుపుతున్న వారు మున్సిపాలిటీ నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా నడుపుతున్నారు. కావున వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని, ప్రతి ఒక్క ఫిల్టర్ వాటర్ సంబంధించిన స్థలాన్ని అధికారులు పరిశీలించి, తనిఖీలు చేసి, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య, అసెంబ్లీ అధ్యక్షుడు గణేష్, మద్దూరు మండల అధ్యక్షులు వెంకటయ్య, జిల్లా సభ్యులు సంద వెంకటేష్ పాల్గొన్నారు.

## సరఫ్ కృష్ణ బాలకేంద్రానికిచేసిన సేవలు మరువలేనివి



**నారాయణ పేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం లోబా లకేంద్రం ఏర్పాటు కొరకు సరాఫ్ కృష్ణ నిరంతరం ఎనలేని కృషి చేశారని డివై యస్ వో శెట్టి వెంకటేష్ బాలకేంద్ర సూపరింటెండెంట్ మహి పాల్ రెడ్డి అన్నారు శనివారం బాలకేంద్రంలో లలిత కళానికేతన్ అధ్యక్షులు సరాఫ్ కృష్ణ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించి అయన ఆత్మ శాంతికి 2నింషాలు మౌనం పాటించి ఈసందర్భంగా వారు మాట్లాడుతు చిన్నారులకు చదువుతోపాటు సాంప్రదాయ కళల నుఅందించాలనే లక్ష్యంతో పట్టణంలో బాలకేంద్రం స్థాపించేందుకు కృషి చేసిన గొప్ప కళకా రులని అయన సేవాలు మరువలేనివని అన్నారు ఈకార్యక్రమంలో సంగ నర్సింహులు వసంత్ రామకృష్ణ కళ్యాణి జ్ఞానామృత తదితరులు పాల్గొన్నారు

## అప్పరాల ప్రాథమిక పాఠశాలకు మైక్ సెట్ ను బహూకరించిన సీనియర్ జర్నలిస్టు రవీందర్ రావు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా అప్పరాల పాఠశాలకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి సీనియర్ జర్నలిస్ట్ %ూ%. రవీందర్ రావు ఆయన తండ్రి ఎస్. లక్ష్మణరావు జ్ఞాపకార్థం గా శనివారం రూ : 13 విలువచేసే మైక్ సెట్ ను బహుకరించడం జరిగింది. పాఠశాలకు మైక్ సెట్ అవసరం ఉందని కోరిన వెంటనే స్పందించి మైక్ సెట్ బహూకరించిన సీనియర్ జర్నలిస్టు రవీందర్ రావు పాఠశాల సిబ్బంది అభినందించారు ఈ సందర్భంగా రవీందర్ రావు సోదరులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలుస శ్రీనివాసులు గౌడ్, ఉపాధ్యాయులు. కురుమూర్తి, శ్రీనాథ్, ఆంజనేయులు ఘనంగా సన్మానించడం జరిగింది.

## నాలుగు నూతన సంక్షేమ పథకాలను పండుగ వాతావరణంలో ప్రారంభించుకోవాలి

### - కలెక్టర్ల వీసీలో సిఎస్ శాంతి కుమారి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలను వనపర్తి జిల్లాలో జనవరి 26న పండగ వాతావరణంలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. ప్రభుత్వం జనవరి 26న 4 ప్రతిష్టాత్మక పథకాలు ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లాల్లో చేయాల్సిన ఏర్పాట్లపై శనివారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. నాలుగు కార్యక్రమాల ప్రారంభ వేడుక ఆయా గ్రామాల్లో పండగ వాతావరణాన్ని తలపించేలా ఉండాలని ఆదేశించారు. ఆయా గ్రామాల్లో నాలుగో కార్యక్రమాలకు సంబంధించిన ఎంపికైన లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసి ఇవ్వాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, జడ్పీ సీఈఓ యాదయ్య, డిఆర్డిఓ ఉమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో బర్రె మృతి



**గండీడ్ మేజర్ న్యూస్:** కరెంటు షాక్ తో బర్రె మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి సల్కర్ పేట్ గ్రామంలో జరిగింది. సల్కర్ పేట్ గ్రామానికి చెందిన రాసుమల్లే కృష్ణయ్య బర్రెలను మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. శుక్రవారం రాత్రి ప్రమాదవశత్తు ట్రాన్స్ ఫార్మర్ దగ్గర కరెంట్ షాక్ తో బర్రె మృతి చెందింది. బర్రె విలువ 95,000 వరకు ఉంటుందని ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం అందజేయాలని రైతు కోరాడు.

## చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి మృతి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలో డంపింగ్ యార్డ్ సమీపంలో లుంగీతో చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడు వివరాల్లోకి వెళ్తే మృతుడైన మొహమ్మద్ షబ్బీర్ తండ్రి పేరు రసూల్ వయసు 53 సంవత్సరాలు కులం ముస్లిం వృత్తి వంట మాస్టర్ తన కుటుంబ సమేతంగా అందాజా 15 సంవత్సరాల క్రితం స్వగ్రామమైన అల్లిపూర్ గ్రామం చిన్నచిన్నకుంట మండలం నుండి కొత్తకోట పట్టణానికి వెళ్లి అక్కడనే ఉంటూ వంట మాస్టారుగా పనిచేసుకొని జీవించుచున్నాడు. మృతుడు మద్యానికి బానిసై తరచుగా మద్యం మత్తులో తన భార్యతో గొడవ పడుతుండెను. తేదీ 16.01.2025 నాడు తన భార్యతో గొడవపడి బయటికి వెళ్ళుచున్నానని ఇంటి నుండి వెళ్లిపోయినాడు. మృతుడి బంధువులు వెతకగా ఆచూకీ లభించలేదు. అయితే మృతుడు మదనాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ సమీపంలో చెట్టుకు అడ్డ పంచతో ఉరి వేసుకుని చనిపోయినాడు. శవాన్ని బట్టి మృతుడు అందాల రెండు రోజుల క్రితం మద్యం మత్తులో ఉరివేసుకొని చనిపోయినట్లు కనిపిస్తుంది. మృతుడికి ముగ్గురు కుమారులు ఒక కూతురు కలరు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది. మృతుడి శవాన్ని పంచనామా నిమిత్తం ఆత్మకూర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించడం అయినది.

## నేడు కోస్గికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక



**కోస్గి మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గము కోస్గిలో పర్యటిస్తారని కోస్గి మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్షన్ రెడ్డి శనివారం తెలిపారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు జరిగి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు జారీ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారని తెలిపారు. మండలంలోని చంద్రవంచ గ్రామాన్ని సందర్శించి లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రానున్న సందర్భంగా కోడంగల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

### - హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న డిఎస్పి నల్లపు లింగయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** కోస్గి మండలం, చంద్రవంచ గ్రామంలో ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కొత్త పథకాలను లాంఛనంగా ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన సందర్భంగా డిఎస్పీ ఎన్ లింగయ్య, జిల్లా అధికారులు చంద్రవంచ గ్రామ శివారులో హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించి, బందోబస్తు ఏర్పాట్ల గురించి పోలీసు అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ లు దస్రు నాయక్, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, ఎస్ఐ బాలరాజు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన బాలికలు



**మక్తల్ మేజర్ న్యూస్** జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. దీప ఆధ్వర్యంలో ఈనెల 23న పట్టణ కేంద్రంలోనిసాయి జ్యోతి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి బాలబాలికల జూనియర్స్ టెన్నికాయిట్ ఎంపికలలోమక్తల్ బ్రిలియంట్ ఉన్నత పాఠశాల విద్యార్థి నులు సంధ్య, రేణుక పాల్గొని ,టెన్నికాయిట్ క్రీడలలో క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైనట్లు బ్రిలియంట్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ జిజి మోల, పి ఈ టి రాకేష్,విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ క్రీడల కు ఎంపికైన బాలికలు ఈనెల 26న హైదరాబాద్ అంబర్ పేట్ ప్లే గ్రౌండ్ లో జరుగు రాష్ట్ర స్థాయి జూనియర్స్ టెన్నికాయిట్ పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపాల్ జి జి మోల్ తెలిపారు. రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన సంధ్య, రేణుకలను అందుకు కృషిచేసిన పిఈటి రాకేష్‌ను, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.దీప, జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, డి వై ఎస్ ఓ వెంకటేష్, పాఠశాల ప్రిన్సిపాల్ జిజిమోల్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు అభినందించారు.

## అంగన్వాడీ విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీ రంగాపూర్ మండల కేంద్రం లోని అంగన్వాడీ సెంటర్ – 4 నందు శనివారం చిన్నారి విద్యార్థులకు శీరంగాపూర్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మరియు జె ఆశన్న స్కూల్ యూనిఫాం దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు మరియు కాంగ్రెస్ నాయకులు బోయ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి బీటీ రోడ్ల సౌకర్యం కల్పిస్తాం : అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**చారకొండ మేజర్ న్యూస్ :** ప్రతి గ్రామానికి బీటీ రోడ్ల సౌకర్యం కల్పిస్తామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రం నుండి రాంపురం వరకు అదేవిధంగా మండలంలోని రామచంద్రాపురం గేటు నుంచి రామచంద్రాపురం వరకు సారబండ తండా నుంచి దొంతలగుట్ట తండా వరకు బీటీ మంజూరైన రోడ్లకు రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నెంబర్ ఠాగూర్ బాలాసింగ్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, మండల అధ్యక్షుడు జమకింది బలరాం గౌడ్ లతో కలిసి కాంగ్రెస్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్లను అభివృద్ధి చేస్తేనే రహదారి సౌకర్యం మెరుగుపడి గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని అన్నారు. ప్రతి గ్రామానికి బీటీ రోడ్ల సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ప్రతి గ్రామంలో బీటీ రోడ్ల నిర్మాణానికి అవసరమయ్యే నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రాంత ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో అచ్చంపేట నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముస్తఫా ముజ్జుబాయ్. జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, మాజీ జెడ్పిటిసి భీముడు నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాని జైపాల్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గారా లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మయ్య గౌడ్, గుండె శివ గౌడ్, గోరేటి శివ, సత్తార్, కుకుదాల శ్రీనివాసులు, వేముల రవి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో పల్లి రైతుల ఆందోళన : గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్





**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వేరుశనగ (పల్లి) కు గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం మార్కెట్ యార్డులో రైతులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన రైతుల కష్టాలు తీరడం లేదని పల్లి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, రైతుల పండించిన పంటకు ఒక నిర్ణీత మద్దతు ధర కల్పిస్తే తప్ప రైతులకు న్యాయం జరగదని వారు స్పష్టం చేశారు, అనంతరం మార్కెట్ చైర్మన్ ఉమా మనీల సంజీవ్ యాదవ్, వైస్ చైర్మన్ పండిత్ రావు జోక్యం చేసుకొని రైతులకు న్యాయం జరిగేలా చేయాలని వ్యాపారస్తులతో మాట్లాడారు, 5వేల లోపల ధర పలికిన వేరుశనగకు 300 రూపాయలు, 5వేల నుండి 6 వేల లోపల ధర పలికిన వేరుశనగకు 200, 6వేల పైన ధర పలికిన వేరుశనగకు 150 రూపాయల ధర పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో రైతులు శాంతించారు, ఈ ధరలు గిట్టుబాటు గాని రైతులు మళ్లీ టెండర్లకు వెళ్లవచ్చని సూచించారు, ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు, రైతులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.







